***RELEASED FROM***

***CPI(M) state office***

H.No. 27-30-3, CPI(M) State Committee Office

Akulavari Street, Governor Pet, Vijayawada -2

☎ 0866 - 2577202

E-mail: cpimap@gmail.com

**- వామపక్ష పార్టీలు**

ప్రచురణార్థం/ ప్రసారార్థం: విజయవాడ,

తేది : జూలై 12, 2017.

## నిర్బంధానికి, అక్రమ అరెస్టులకు ఖండన

**పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలం గరగపర్రు దళితుల సాంఘిక బహిష్కరణను వ్యతిరేకిస్తూ ఛలో భీమవరం కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్ళిన సిపియం రాష్ట్ర కార్యదర్శి పి.మధు, తదితర నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేయడాన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. అరెస్టు చేసినవారిని తక్షణమే విడుదల చేయాలని, దళితులపై సాంఘిక బహిష్కరణను వెంటనే ఎత్తివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.**

గరగపర్రు గ్రామ పంచాయతీలో దళితులపై సాంఘిక బహిష్కరణను ఎత్తివేయాలని కోరుతూ ఈ రోజు (జూలై 12న) ఛలో భీమవరంకు వ్యవసాయ కార్మికసంఘం, కులవివక్ష వ్యతిరేకపోరాట సంఘం పిలుపునిచ్చాయి. కానీ పోలీసులు సభకు అనుమతి ఇవ్వకపోగా 144 సెక్షన్ మరియు 30 సెక్షన్ విధించి, భీమవరం పట్టణాన్ని వందలాదిమంది పోలీసులు అన్నివైపులా దిగ్బంధనం చేశారు. అక్కడి ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు. అయినా వీటన్నింటినీ ఛేదించుకొని భీమవరంలో సభ జరిగే పాత బస్టాండ్ సెంటర్‌కు సిపియం రాష్ట్ర కార్యదర్శి పి.మధు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు దడాల సుబ్బారావు, వి.ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్, సిపియం నాయకులు బి.బలరాం, మంతెన సీతారాం, జె.ఎన్.వి.గోపాలం, ఐద్వా కార్యదర్శి సత్యవతి, తుందుర్రు పోరాట కమిటీ నాయకుడు త్రిమూర్తులు, తదితర నాయకులు, కార్యకర్తలు చేరుకున్నారు. వారిని పోలీసులు అరెస్టు చేసి కాళ్ళ పోలీసు స్టేషన్‌కు తరలించారు. అరెస్టయినవారిని పరామర్శించేందుకు భీమవరం నుండి వెళ్తున్న మాజీ పార్లమెంటు సభ్యులు హర్షకుమార్‌ని కూడా అరెస్టు చేశారు.

సాంఘిక బహిష్కరణ జరిగిన గరగపర్రు ప్రాంతాన్ని కూడా అన్నివైపులా దిగ్బంధనం చేశారు. అయినా వందలాదిమంది దళితులు భీమవరం - తాడేపల్లిగూడెం వయా గరగపర్రు రోడ్డుపై బైటాయించి రాస్తారోకో చేస్తున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి భీమవరంకు వస్తున్న వందలాదిమంది వారిని ఎక్కడికక్కడ అడ్డుకొని అరెస్టులు చేశారు.

**గత మూడు నెలలుగా జరుగుతున్న సాంఘిక బహిష్కరణను ఎత్తివేసేందుకు చర్యలు తీసుకోకపోగా ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగించడం గర్హనీయం. నిర్బంధంతో ఉద్యమాన్ని అణచివేయాలనుకోవడం అవివేకం. పోలీసుల నిర్బంధ చర్యలను ఖండించాలని పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజాతంత్రవాదులకు, మేధావులకు, ప్రజలకు వామపక్షాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.**

| | | |
|---|---|---|
| **(కె.రామకృష్ణ)**<br>సిపిఐ | **(వై.వెంకటేశ్వరరావు)**<br>సిపిఐ(యం) | **(వై.సాంబశివరావు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| **(గుర్రం విజయకుమార్)**<br>సిపిఐ(యంఎల్) | **(యం.వెంకటరెడ్డి)**<br>యంసిపిఐ(యు) | **(బి.బంగార్‌రావ్)**<br>సిపిఐ(యంఎల్)లిబరేషన్ |

| | | | |
|---|---|---|---|
| **(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | **(బి.ఎస్. అమర్‌నాథ్)**<br>యస్‌యుసిఐ(సి) | **(పి.వి.సుందరరామరాజు)**<br>ఫార్వర్డ్‌బ్లాక్ | **(జానకి రాములు)**<br>రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |